# రాతలు!

ఆయపిళ్ల సత్తిబాబు

రాస్తావు రాతలు. చేవలేని రాతలు, రాతల్లో అభిప్రాయం వుండఖర్లే?...నీ మట్టుకు నీరాతలు అచ్చయితే చాలు!...అచ్చయేపాటి కాయితం ఖరీదు కూడ వుండవే నీ రాతలు!...రాశావ్!!...

ప్రేమ ప్రవాహం వెల్లువిరిగి పోయినట్టు వ్రాస్తావు. ప్రేమంటే అర్థం తెలీని నీ మూర్ఖత్వం బయటపడ్డానికి...నీవురాసిన నాలుగు ముక్కల్లో 3¾ ప్రేయసికి వదలిన ప్రేమోత్తరాలే!...భావకవీ! ఎప్పుడేనా అల్లాటి లేఖలు నీ ప్రేయసికి రాశావు? కథ నే పేరుతో కాగితాలు నింపడమేనా?... నీ ప్రేమలేఖలు కాదుగాని - పుస్తకం అంటేటి మీద ఏవగింపు కలిగిస్తోంటాయి.

సంఘంగురించి ఏమిటో రాస్తావు...సంఘం సంఘంఅని అఘోరిస్తావు-సంఘంలో నువ్వూ ఓ వ్యక్తివేనా?—స్త్రీని ప్రేమించటం - ప్రేమప్రవాహానికవాంతరాలు—కోసకి—చిగిర్చటం, తప్పితే నాయకీ నాయకుల్లో ఒకారు హృదయం తట్టుకోలేక ఉన్మాదులయిపోటం - లేకపోతే బలవన్మరణం!... ఇవే పద్ధతుల్లో నీ రాతలు పరుగులెడుతూంటాయి... కేవలం కాలాన్ని చంపటానికోసం, ఆతృతతో పుస్తకం తెరచిన పాఠకుడి హృదయం నీ రాతల్ని చూడగానే ఏమవుతుందో గ్రహించావా?—ఎన్నిసార్లు రాసిన ఇవేరాతలా?— భావకవీ!

ప్రేమించుకున్న స్త్రీ పురుషుల ప్రేమ ప్రవాహానికడ్డంకులొస్తాయి. ప్రేమికులు పిచ్చివాళ్ళవుతారు. వాళ్ళ పిచ్చికేకలతో నీ కాగితాలు తెగ నింపుతావు...అర్థంలేని పిచ్చికేకలు చూపెడతావు నీ రాతల్లో...పిచ్చిదయిందని నువ్వురాస్తేచాలు—నీకన్నా పాఠకుడు స్వాభావికమయిన ఆ పిచ్చితనాన్ని బాగా చేసుకోగలడు...కాని........ నీ రాతలుమట్టుకు పాఠకుణ్ణి కూడ పిచ్చెక్కిస్తాయ్—

కాయితం ఖరీదు గ్రహించుకోలేని రాతగాళ్లు లేఖలు వ్రాస్తారు...పత్రికల్లో సవాలు చేస్తారు... దొమ్మరితనానికి పూనుకుంటారు - మొదట - పాఠకుడి హృదయం విసుగెత్తి వుంటుంది - దానికి సవాలుగా - నీ నీతిబోధలు......గా కొంతడబ్బు వినియోగించి (కాలం వ్యర్థంకోసం) పుస్తకం కొనుక్కున్న పాఠకుడి హృదయం ఎంత విచారిస్తుందో గహించగలవు—

* * *

కనబడగానే పలకరిస్తాడు కవి! "జోహార్, 'స' గారా?— నమస్కారాలు...మీరేమయినా వ్రాస్తున్నారా"...?...రోజుకు గం॥ 12 లు లైబ్రరీలోపత్రికలు బుక్కుపెట్టే మనిషి—ఎవరేమిటి రాస్తున్నారో అతడికి తెలీదూ?—నా జబాబు—"అప్పుడప్పుడు—"

ఓ మాటు నిట్టూర్చి మరిచిపోయినట్టు అడుగుతాడు—

"చూశారా ఈ నెల కథాంజలి"—?

"చూడకేం?"—

మరోక వేడి నిట్టూర్పు - చల్లకొచ్చి ముంత దాచినట్టు—"మనది-పడ్డాది" ఓ చిన్న మందహాసం అక్కణ్ణుంచి మొదలు - తన అభిప్రాయం —తనెందుకు రాశాడో - లోకంమీద ఎంత కొట్టాడో మొదలైనవి - వోదుల్చుకొనేసరికి ½ డజను సబ్బులవుతాయి—

ఇంకోహ సినీమావిమర్శకుడు స్టుడియో మోహం ఎరక్కపోయినా—తారలగురించి - స్టుడియోల గురించి తెగరాస్తాడు. కనిపించ భయం!—మొదటి ప్రశ్న—"సినీమా చూశారా?"—

* "శ్రీవిన్ ఆమ్ల" తలనూనెనే తప్పక వాడండి. *

"నిన్న నేగా వస్త—"

"అవున్లెండి-ఓ మాటు చూడవలసిన చిత్రమే-అయినా మనవాళ్లు ఎప్పుడూ పాతతారల్నె పట్టుకుంటారండీ—మాటకి హిందీ ఫిల్ములు చూడండి సరికొత్త తారల్ని ఎంత చమత్కారంగా తెరకెక్కిస్తారో... చెక్కి రాసేశానులెండి—ఈ మాటు ఏదో వొహటి అయిపోవాలి వీళ్ళకూ నాకూ... చూస్తారు కదూ ?—"

"ఓ మాటు వెళ్లాలండీ"—

నాలుక్కరుచుకుంటాడు— "ఈ ఫిల్ము గురించి దంచి రాశానులెండి—ఓ మాటు పార్కులోకి తెస్తాను—చూస్తారు కదూ."

"తప్పకుండాను—"

* * *

'ఇంకో భావకవి—నడి బజార్లోనయినా పొరపాటున కనిపిస్తే — చెయ్యిపట్టుకుంటాడు-"ఒక్కసారి—మాయింటికిరా—అలా కూర్చుందికే"...... చెయ్యిపట్టుకు ఈడ్చుకెళతాడు... బీరువాలోంచి పడేస్తాడు కవితకట్టలు—" చూడవోయ్—ఎన్ని రాశానో—ఒహొక్కటి—ప్రియురాలి అధరం మీద అమృతపు చిలుకు...ఎంతరాసినా ఏలా రాసినా అచ్చవకపోతే ఎవరిది తప్పు—వేస్తారంటే చెప్పలేనుగాని... శ్రీశ్రీలోను—కృష్ణశాస్త్రి కవితల్లోను—ఏమున్నాయ్—" ఊరికే కంటి నీరు పెడతాడు—బ్రహ్మాండంపైని తప్పుకువస్తాను అతడి దుఃఖాన్ని చూడలేక—నావిచారం అతడి భావగీతికలు దివ్యమయినవి కాకపోవడం చాతకాదు. అతడు ఈర్ష్యతో ఏడుస్తున్నాడని కాదు—చెత్త కథలకు స్థానమిచ్చే కొన్ని పత్రికలు—అతడి ప్రోత్సాహాని కూడ యేమాత్రం చేయూతనివ్వకపోటం—

ఇంకా అనేకరకాలు— రాత్రిపగల్లు అదే ఆలోచన—మాట్లాడితే అదేఘోష...పిచ్చిపిచ్చిగా వుంటారు...విమర్శించాలంటె స్థలంచాలదు.

నేనిలా రాస్తున్నానని నువ్వేమీ అనుకోకు నేనూ ఓ పాఠకుణ్ణే—నాలాటి పాఠకుల పాతికమంది అభిప్రాయాలున్నాయి—ఇందులోను, పాఠకుల తరపున విమర్శించటానికి నాకెన్నయినా హక్కులున్నయ్. మామూలుగా కథరాయడమనేది గాలి షికారుకు పోయేటంత సులువయినపని. నీ రాతలచేత ఉద్బోధన చెయ్యాలని వుందా— నీ ఆశయాన్ని కథల్లో చూపించకు—

సూటిగా హృదయాన్ని దూసుకుపోయేట్టు చిన్న చిన్న వ్యాసాల్లో రాయి. కథలుచాత హృదయాలు మారే కాలంపోయింది.


ఉపయోగించండి



వాసు మద్రాసు నస్యం



వాసనలో శ్రేష్ఠమైనది

తయారు చేయువారు :— వాసు భూపేంద్రనాథ్ అండు కంపెని, బెజవాడ & మదరాసు.